

# విభారే

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 07 జూలై 2021 సంపుటి : 02 సంచిక :345 పేజీలు : 4 వెల : రూ 3-00


# 5 రాష్ట్రాలకే ప్రాధాన్యం?

### 28 స్థానాలను భర్తీ చేసే అవకాశం త్వరలో ఎన్నికలు జరగబోయే 5 రాష్ట్రాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యం



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రివర్గ విస్తరణపై కసరత్తు కొనసాగుతుంది. జూలై 8న ఉదయం 10:30కి కేంద్ర కేబినెట్ విస్తరణ ఉండవచ్చని సమాచారం. 20 మందికి పైగా కొత్తవారికి కేబినెట్‌లో అవకాశం దక్కనుంది. ముఖ్యంగా త్వరలో ఎన్నికలు జరగబోయే 5 రాష్ట్రాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. మంత్రుల పనితీరు ఆధారంగా శాఖల మార్పు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కేంద్ర కేబినెట్‌లో మొత్తం 81 మంది మంత్రులకు అవకాశం ఉండగా.. ప్రస్తుతం 53 మందితోనే మంత్రివర్గం కార్యకలాపాలు కొనసాగిస్తుంది. మిగిలిన 28 స్థానాలను మరో రెండు రోజుల్లో భర్తీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ తన నివాసంలో ముఖ్యనేతలతో భేటీ అయినట్లు తెలిసింది. కేబినెట్ విస్తరణ గురించి ఈ భేటీలో చర్చించనున్నారని మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఆశావాహుల జాబితాలో సీనియర్ నాయకుడు జ్యోతిరాధిత్య సింధియా, అస్సాం మాజీ సీఎం శర్వానంద్ సోనోవాల్, జేడీయూ నాయకులు ఆర్‌సీపీ సింగ్, లల్లాన్ సింగ్, అప్నా దళ్ నేత అనుప్రియ పాటిల్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో కొందరు ఇప్పటికే హస్తినకు చేరుకున్నారు.

# 104 కాల్ సెంటర్..

# వన్ స్టాప్ సొల్యూషన్ కావాలి: సీఎం జగన్





అమరావతి: రాష్ట్రంలో ఫీవర్ సర్వే నిరంతరాయంగా జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. జ్వరం లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేసి, వైద్య సేవలందించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. నోటిఫై చేసిన ఆస్పత్రులను పర్యవేక్షించాలని, ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 104 కాల్ సెంటర్.. వన్ స్టాప్ సొల్యూషన్ కావాలని, థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం జగన్ పేర్కొన్నారు. వ్యాక్సినేషన్ సెకండ్ డోస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.జులై 9 నుంచి 23 వరకు రైతు భరోసా చైతన్య యాత్రలు చేపట్టాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఆర్‌బీకేల విధివిధానాలు, సీఎం యాప్ పనితీరు, ఈ-క్రాపింగ్, వ్యవసాయ సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎం జగన్ తెలిపారు. విత్తనాల నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు పరిశీలనలు చేయాలని, నకిలీ విత్తనాలను అడ్డుకోవడానికి గట్టి చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.జగనన్న పచ్చతోరణం కార్యక్రమంపై దృష్టి పెట్టాలని, విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా సాగాలని సీఎం జగన్ పేర్కొన్నారు. డిసెంబర్‌కల్లా 4,024 గ్రామాలకు ఫైబర్ కనెక్షన్ అందుతుందని, ఆ సమయానికల్లా ఆయా పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు సిద్ధం కావాలన్నారు. పట్టణాల్లో మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమంపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. అర్హులైన వారికి 90 రోజుల్లోగా ఇంటి పట్టాలు ఇవ్వాలని సూచించారు.ఆర్‌వోఎఫ్‌ఆర్ కింద పంపిణీ చేసిన భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, హార్టికల్చర్, సెరికల్చర్‌లు ఆయా భూముల్లో సాగయ్యేలా చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న రైతు దినోత్సవం నిర్వహిస్తున్నామని, 22న వైఎస్‌ఆర్ కాపునేస్తం, 29న జగనన్న విద్యాదీవెన అమలు చేస్తామని సీఎం జగన్ తెలిపారు.

# జీఎస్టీ వసూళ్లు రూ.92,849 కోట్లు..



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు జూన్ నెలలో 92,849 కోట్లుగా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ చెప్పింది. ఈ ఏడాది జూన్ 5వ తేదీ నుంచి జూలై 5వ వరకు ఆ మొత్తం జీఎస్టీగా వసూలైనట్లు ప్రభుత్వం వెల్లడించింది. వాస్తవానికి ఇటీవల ప్రతి నెల లక్ష కోట్లకు పైగా జీఎస్టీ వసూల్ అయ్యేది. క ఆనీ ఇటీవల పన్నుదారులకు కొన్ని రాయితీలు ప్రకటించడం వల్ల ఈ నెలలో జీఎస్టీ వసూళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని రిలీఫ్ చర్యలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే గత ఏడాదితో పోలిస్తే జూన్ నెలలో ఈసారి రెండు శాతం వసూళ్లు పెరిగినట్లు ప్రభుత్వం చెప్పింది .గత 8 నెలల నుంచి జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్లు దాటాయి. కానీ ఈ ఏడాది జూన్‌లో తక్కువ సంఖ్యలో వసూళ్లు జరిగాయి. మే నెలలో ఎక్కువ శాతం రాష్ట్రాలు లాక్‌డౌన్‌లో ఉన్న కారణంగా వసూళ్లు తగ్గినట్లు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. మే నెలలో 3.99 కోట్ల ఈ-బిల్లులు నమోదు అయినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలలో 5.88 కోట్లు ఈబిల్ రూపంలో చెల్లించగా.. మేలో అది 30 శాతం తగ్గినట్లు తేలింది. కానీ మళ్లీ జూన్ నెలలో ఈ-బిల్లులు 5.5 కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# కృష్ణానది జల విద్యుదుత్పత్తి వివాదంపై హైకోర్టులో విచారణ




హైదరాబాద్: కృష్ణానది జల విద్యుదుత్పత్తి వివాదంపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సీజే హిమాకోహ్లి ధర్మాసనమే విచారణ చేపట్టాలని తెలంగాణ అడ్వొకేట్ జనరల్ కోరింది. నదీ జలాల అంశం రోస్టర్ ప్రకారమే సీజే ధర్మాసనానికి వస్తుందని టీఏజీ తెలిపింది. ప్రస్తుతం విచారణ జరుపుతున్న ధర్మాసనానికి సమాచారం ఇవ్వాలని జస్టిస్ రామచంద్రరావు బెంచ్‌కు ఏజీ తెలిపారు. రోస్టర్‌పై అభ్యంతరాలను రామచంద్రరావు బెంచ్ దృష్టికి తీసుకెళ్లాలని సీజే హిమాకోహ్లి చెప్పినట్లు బెంచ్‌కు తెలంగాణ అడ్వొకేట్ జనరల్ వివరించారు. ఇరువైపులా లాయర్లు గందరగోళం సృష్టిస్తున్నారని సీజే హిమాకోహ్లి అసహనం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులకు ఉద్దేశాలు ఆపాదించడం తగదని సీజే హిమాకోహ్లి తెలిపారు. న్యాయమూర్తిపై అభ్యంతరాలుంటే పిటిషన్ వెనక్కి తీసుకోవాలని సీజే ఆదేశించింది. మధ్యంతర పిటిషన్ వెనక్కి తీసుకుంటామని తెలంగాణ ఏజీ తెలిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాది వెంకటరమణపైనా సీజే హిమాకోహ్లి అసహనం వ్యక్తం చేశారు. జస్టిస్ రామచంద్రరావు బెంచ్ వద్ద నిన్న ఎందుకు ప్రస్తావించారని సీజే మందలించారు. ఫలానా బెంజ్ కావాలని కోరడం పద్ధతి కాదని సీజే హిమాకోహ్లి తెలిపారు. ఏ బెంచ్ విచారణ చేపట్టాలో తామే నిర్ణయిస్తామని సీజే హిమాకోహ్లి పేర్కొన్నారు. మరలా విచారణ తేదీపై న్యాయవాదులకు తామే సమాచారం ఇస్తామని సీజే హిమాకోహ్లి తెలిపారు.

# ప్రగతి భవన్‌లో బిర్యానీ తిన్నప్పుడు ఆవిషయం తెలియదా?: దేవినేని



అమరావతి: ఒక్కసారి ఒక్కసారని ఈవీఎంల పుణ్యమా అని సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని తెలుగుదేశ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పక్క రాష్ట్రంలో శ్రీశైలం దగ్గర జల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంటే సీఎం జగన్‌రెడ్డి నోరు తెరవలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. 2 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలోకి పంపించారని దేవినేని ఉమ మండిపడ్డారు. చెరువుల్లోకి నీళ్లు పంపించకుండా నీళ్ల సముద్రంలోకి పంపించారన్నారు. జాబ్ క్యాలెండర్ తీసుకొచ్చి జగన్ ఉద్యోగుల ఉసురు కొట్టుకున్నారన్నారు. లక్షలాది మంది పిల్లలు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూశారన్నారు. ప్రతి నిత్యం స్కామ్‌లు చేస్తూ వేల కోట్లు దోచుకుతింటున్నారని దేవినేని ఉమ ధ్వజమెత్తారు.'కర్నూలు జలదీక్షలో ఏమన్నావ్ జగన్.. అప్పుడు గుర్తుకు రాలేదా తెలుగు వారు' అని దేవినేని ఉమ ప్రశ్నించారు. 2500 కోట్లకు కక్కుర్తి పడి రావాల్సిన బకాయిలు అన్ని గాలికొదిలేశారని దేవినేని ఉమ దుయ్యబట్టారు. పోలవరంలో కేసీఆర్ ఒక మీటర్ తగ్గించమంటే జగన్ 5 మీటర్లు తగ్గించి పక్క రాష్ట్రంతో లాలూచీ పడ్డారని మండిపడ్డారు. అమరావతి ఇక్కడ నుంచి వెళ్లిపోతే రాజీనామా చేస్తానన్న వసంత కృష్ణ ప్రసాద్ ఇప్పుడు తాను ఎప్పుడన్నానని మాట మారుస్తున్నారని దేవినేని ఉమ చెప్పారు. రాజధాని మార్పుతో తిరువూరులో ఎకరం విలువ 10 లక్షలకు పడి పోయిందన్నారు. ఈరోజు ఈ సన్నాసులు నిర్వాకంతో డ్యామ్‌కు ముంపు వచ్చిందని దేవినేని ఉమ హెచ్చరించారు.పోలవరం భూ నిర్వాసితులకు వరద సహాయం నేటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆ రోజు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 7 ముంపు మండలాలను తమకు ఇస్తేనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పారన్నారు. చంద్రబాబు అన్న మాట ప్రకారం 7 ముంపు మండలాలను కలిపి పోలవరం కల సాకారం చేశారని దేవినేని ఉమ చెప్పారు. చంద్రబాబు అసెంబ్లీలో చెబితే తొందరపాటు వద్దు పెద్ద వాళ్లతో కూర్చొని నిర్ణయం తీసుకోమంటే ఎగతాళి చేశారన్నారు.గత ఆరేళ్లలో లేని జలవివాదం ఈరోజు ఎందుకు వచ్చిందని నిలదీశారు. ప్రగతి భవన్‌లో బిర్యానీ తిన్నప్పుడు లేని వివాదం ఈరోజు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.అపెక్స్ కౌన్సిల్‌లో ఏమి జరిగిందో ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు.

# 'నీకెందుకు జన్మనిచ్చానా అని సొంత జిల్లా కన్నీరు పెడుతుంది..'

, అమరావతి: సొంత జిల్లాలోని సాగునీటి ప్రాజెక్ట్‌లకు అడ్డుతగులుతూ, తన అనూనయులతో గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్లు వేయించిన చంద్రబాబు రైతు ద్రోహి అని, అలాంటి వ్యక్తి చిత్తూరు గడ్డపై పుట్టడం ఆ జిల్లా వాసుల దురదృష్టమని వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పక్ష నేత విజయసాయిరెడ్డి ట్విటర్ వేదికగా మండిపడ్డారు. గతంలో మహానేత వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్ట్‌లపై ప్రసాద్ నాయుడు అనే తన అనుకూలస్తుని చేత కేసులు వేయించి రెండేళ్లు అడ్డుకున్న చంద్రబాబు.. ఇప్పుడు సీమ ఎత్తిపోతల పథకంతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిత్తూరు జిల్లా ప్రాజెక్టులకు అడ్డుతగులుతున్నాడని ఆరోపించారు. అప్పట్లో మహానేత వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞంను ప్రసాద్ నాయుడు చేత కేసులు వేయించి రెండేళ్లు అడ్డుకున్నాడు చంద్రబాబు. ఇప్పుడేమో సీమ ఎత్తిపోతల పథకంతో పాటు జగన్ గారు మొదలు పెట్టిన చిత్తూరు ప్రాజెక్టులపై స్టే కోరుతూ తన వాళ్ళతో గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్లు వేయించాడు రైతు ద్రోహి.రైతులు చల్లగా ఉంటే ఓర్వలేని చంద్రబాబు.. సొంత జిల్లా ప్రాజెక్ట్‌లపైనే స్టే కోరుతూ తన వాళ్ళతో గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్లు వేయించాడని ఆరోపించారు. తనకు రాజకీయ బిక్షపెట్టిన సొంత గడ్డకు మేలు చేయాల్సింది పోయి, సాగునీటి ప్రాజెక్ట్‌లకు అడ్డుతగులుతూ, ఆ ప్రాంత రైతుల కడుపు కొడుతున్న రైతు ద్రోహి చంద్రబాబు అని విమర్శించాడు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం.. పిల్లను, పదవిని ఇచ్చిన మామకు వెన్నుపోటు పొడవడం చంద్రబాబు నైజమని ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లాలోని 1.10లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే 3 రిజర్వాయిర్లను అడ్డుకునేందుకు ఎన్జీటీలో పిటిషన్లు వేయించిన చంద్రబాబును చూసి నీకెందుకు జన్మనిచ్చానా అని సొంత జిల్లా కన్నీరు పెడుతోందని పేర్కొన్నారు.

# కేసీఆర్ ఢిల్లీ వెళ్లినా.. న్యాయం మావైపే..

అమరావతి: తెలంగాణ కడుతున్న అక్రమ ప్రాజెక్ట్‌లపై కేంద్రం, కేఆర్ఎంబీ వద్ద వాదనలు వినిపిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కేఆర్ఎంబీ మీటింగ్ వదిలి కేసీఆర్ ఢిల్లీ వెళ్తే ఏమవుతుంది? అని సజ్జల ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లినా... న్యాయం మావైపే ఉందని ఆయన అన్నారు. కేఆర్ఎంబీ మీటింగ్‌కు వచ్చి తెలంగాణ తమ వాదన వినిపిస్తే బాగుంటుందని ఆయన కోరారు. సమస్య ఇక్కడే పరిష్కారం అయ్యేది.. ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం ఏముంది? అని అన్నారు. న్యాయబద్ధ హక్కు కోసం కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సజ్జల తెలిపారు. కేఆర్ఎంబీ పక్షపాతంగా వ్యవహరిస్తోందని సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు.తెలంగాణ కడుతున్న అక్రమ ప్రాజెక్ట్‌లు కేఆర్ఎంబీకి కనిపించడం లేదా? అని నిలదీశారు.



విద్యుత్ పేరుతో అక్రమంగా నీటిని వృథా చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ సగం వాటా అడగడం అసంబద్ధం అని ఆయన విమర్శించారు. విభజన జరిగినప్పుడే ఎవరి వాటా ఏంటనేది నిర్ణయించారని సజ్జల గుర్తు చేశారు. ఇక ఈ సమస్యంతా చంద్రబాబు వల్లే వచ్చిందని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ఆరోజు తెలంగాణ ప్రాజెక్ట్‌లపై మాట్లాడి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని అన్నారు. నాడు పారిపోయిన చంద్రబాబు ఇప్పుడు వచ్చి సీఎంని విమర్శించడం అర్థరహితమని, కృష్ణా జలాల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.

# దేశంలో కొత్తగా 34వేల కరోనా కేసులు..

న్యూఢిల్లీ : దేశంలో కరోనా మహమ్మారి ఉధృతి తగ్గుతున్నది. గడిచిన 24 గంటల్లో 34,703 కొత్తగా కేసులు నమోదయ్యాయని కేంద్ర కుటుంబ, ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది. 111 రోజుల తర్వాత అతి తక్కువగా పాజిటివ్ కేసులు రికార్డయ్యాయని పేర్కొంది. రోజువారీ కేసుల కంటే ఎక్కువ మంది బాధితులు కోలుకుంటుండడంతో యాక్టివ్ కేసులు సంఖ్య తగ్గుతోంది. ప్రస్తుతం 4.64లక్షలకు తగ్గి.. 101 రోజుల కనిష్ఠానికి చేరుకున్నాయని చెప్పింది. తాజాగా వైరస్ నుంచి 51,864 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారని చెప్పింది. మరో వైపు 553 మంది రోగులు వైరస్ బారినపడి మృత్యువాతపడ్డారు.కొత్తగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 3,06,19,932కు చేరింది. ఇందులో మొత్తం 2,97,52,294 మంది బాధితులు కోలుకున్నారు. వైరస్ బారినపడి 4,03,281 మంది మృత్యువాతపడ్డారు.

# సంపాదకీయం

బుధవారం 07 జూలై 2021

## రఫేల్ రహస్యాలు బయిటకు వస్తాయా

భారత వైమానిక రక్షణలో కీలకంగా మారిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవినీతిపై మరోసారి తేనెతుట్ట కదులుతోంది. రాజకీయ డిమాండ్లు మిన్ను ముడుతున్నాయి. ఈ విమానాల సాంకేతిక సామర్థ్యం, రక్షణ పటుత్వం పై ఎటువంటి అనుమానాలు, సందేహాలు లేకపోయినప్పటికీ ముడుపులు ముట్టాయనే అంశమే రగడకు కారణమవుతోంది. మొదట్నుంచీ ఈ ఆరోపణలున్నాయి. కానీ ఈమధ్యనే ఫ్రాన్స్ ప్రభుత్వం సైతం ఈ విషయంపై దృష్టి పెట్టడంతో మళ్లీ గొడవ మొదలైంది. అక్కడ న్యాయ విచారణకు ఆదేశించారు. పర్యవసానంగా భారత రాజకీయ నాయకత్వంలో ప్రకంపనలు మొదలయ్యాయి. ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెసు పార్టీ సంయుక్త పార్లమెంటరీ బృందంతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. ఫ్రాన్స్ లోని అవినీతి నిరోధక శాఖ విమానాల సరఫరా దారు దసాల్ట్ ఏవియేషన్ కు సంబంధించి ఆడిట్ చేస్తున్న సందర్భంగా తీగ దొరికింది. బారత్ లో దళారీ కంపెనీకి భారీ నజరానా ముట్టినట్లు అంచనాకు వచ్చింది. డెఫ్ సిస్ అనే కంపెనీకి భారత్ లో నమూనాల తయారీకి 11 లక్షల యూరోలు చెల్లించినట్లు తేలింది. నమూనాలు లేవు. దానికి సంబంధించిన ఆధారాలు సైతం లేవు. దీంతో ఇది కేవలం ముడుపు చెల్లించడానికి ఎంచుకున్న రహస్య మార్గంగా ఫ్రాన్స్ ఒక నిర్ధారణకు వచ్చింది. దీనిపైనే తాజా దర్యాప్తు మొదలైంది. మన దేశంలో ఎంత పెద్ద అవినీతి చోటు చేసుకున్నా, దున్నపోతుపై వాన మాదిరే. ఎవరూ పెద్దగా పట్టించుకోరు. కానీ ఇతర దేశం దర్యాప్తు ప్రారంభించడమంటే సీరియస్ అంశమే. ఇది దేశ ప్రతిష్ట కే కాకుండా నాయకత్వానికే మచ్చ తెచ్చే అవకాశం కూడా ఉంటుంది.మనదేశంలో కుంభకోణాలపై విచారణ అంటే పెద్ద ఫార్సు. ఎంత పెద్ద స్కాం చోటు చేసుకున్నా ఏలిన వారి ఆలోచనలకు అనుగుణంగా విచారణలు సాగుతుంటాయి. ఏళ్లు పూళ్లు పడుతుంటాయి. ప్రజల దృష్టిలో పాతబడ్డాక విచారణలు మూతపడిపోతుంటాయి. ఎవరికీ శిక్ష పడదు. అసలు కుంభకోణంలో నిజానిజాల నిగ్గూ తేలదు. ఇది భారత వ్యవస్థలోని ప్రధాన లోపం. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుపై చాలా కాలంగా రచ్చ సాగుతోంది. 2019 ఎన్నికలకు ముందే ప్రతిపక్షాలు దీనిని ఎన్నికల అంశంగా మార్చాలని చూశాయి. న్యాయస్థానాల్లోనూ కేసులు వేశాయి. కానీ కోర్టుల వద్ద ఆధారాలు సమర్పించలేకపోవడం, పైపెచ్చు ప్రభుత్వం ఇది రక్షణకు సంబంధించిన వ్యవహారంగా , కాగ్ సైతం క్లీన్ చిట్ ఇచ్చినట్లు అఫిడవిట్ ఇవ్వడంతో కేసులు వీగిపోయాయి. ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. అంతా సాఫీగా ముగిసిపోయిందనుకుంటున్న తరుణంలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలులో అక్రమాలు , అవినీతి పై నిగ్గు తేల్చేందుకు న్యాయ విచారణకు ఆదేశించింది ఫ్రాన్స్ ప్రభుత్వం. ఇదొక అసాధారణ పరిస్థితి. భారత ప్రభుత్వంతో ముడిపడిన ఒప్పందంపై ఫ్రాన్స్ ఈ చర్య తీసుకుందంటే ఆరోపణల్లో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నట్లేననేది దౌత్య వర్గాల అంచనా. ఈ క్లిష్ట సమస్య నుంచి ప్రభుత్వం ఎలా బయటపడుతుందనేది పక్కన పెడితే ప్రతిపక్షాల రాజకీయ దాడిని తట్టుకోవడమే కష్టం.నిజానికి రఫేల్ యుద్ధ విమానాల డీల్ యూపీఏ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పైగా పూర్తయింది. ఫ్రాన్స్ కు చెందిన దసాల్ట్ ఏవియేషన్ సంస్థ, దేశీయభాగస్వామిగా భారత ప్రభుత్వ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో కలిసి ఈ విమానాలు తయారు కావాల్సి ఉంది. యూపీఏ ప్రభుత్వం దిగిపోవడంతో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. కాంట్రాక్టును కొనసాగిస్తూనే మార్పులు చేర్పులు చేసింది ప్రభుత్వం. విమానాల సంఖ్యను తగ్గించి మరింత ఆధునిక టెక్నాలజీని పెంచేందుకు ఒప్పందం చేసుకుంది. హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ స్థానంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ను పార్టనర్ గా చేర్చారు. దీనిపై విమర్శలు రావడంతో దసాల్ట్ కంపెనీయే రిలయన్స్ ను ఎంపిక చేసుకుందంటూ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయితే ఫ్రాన్స్ ప్రభుత్వం భారత భాగస్వామిని ఎంపిక చేసుకునే అధికారం తమకు లేదని తేల్చి చెప్పింది. అంటే కేంద్ర ప్రభుత్వమే అనిల్ అంబానీకి భాగస్వామ్య హోదా కల్పించిందనుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తు అయితే అసలు ఈ కాంట్రాక్టు పొందడానికి దసాల్ట్ కంపెనీ భారత్ లో మధ్య దళారులకు ముడుపులు ఇచ్చిందన్న అంశం ప్రస్తుతం కుదిపేస్తోంది. లెక్కకు అందని రీతిలో, డెఫ్ సిస్ అనే భారత కంపెనీకి చెల్లింపులు సాగాయి. దీని లోగుట్టు ప్రస్తుతం ప్రశ్నార్థకమవుతోంది.విచారణలు, దర్యాప్తుల అంకంలో ఎన్డీఏ, యూపీఏ అన్న తేడాలే లేవు. ఏ ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పటికీ దళారులు మాత్రం మారడం లేదు. వీవీఐపీలకు వినియోగించే అగస్టా- వెస్ట్ లాండ్ హెలికాప్టర్ల కుంభకోణం యూపీఏ హయాంలో చోటు చేసుకుంది. అప్పుడు ముడుపుల వ్యవహారంలో దళారులుగా వ్యహరించిన వారిని అరెస్టు చేశారు. విచారణ సాగింది. ఇప్పుడు రఫేల్ ముడుపుల విషయంలోనూ ఆ దళారులే ఉన్నట్లు వెల్లడి కావడం విశేషం. అంటే ప్రభుత్వాలు మారుతున్నాయి. దళారులు మాత్రం వాళ్లే. అటు ఇటు సొమ్ముల మార్పిడిలోవారే మధ్యవర్తుల పాత్ర పోషిస్తున్నారు. వారి చాకచక్యాన్ని , చేతివాటాన్ని నాయకులు తమకు అనుకూలంగా వినియోగించుకుంటున్నారు. అవినీతి సంపదను చేతులు మార్చడంలో వారి వృత్తి నైపుణ్యాన్ని వాడుకుంటున్నారు. అందుకే నాయకులకు, దళారులకు శిక్షలు పడటం లేదు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. శిక్షలు వేయించడంపై శ్రద్ధ పెట్టడం లేదు. బోఫోర్స్ మొదలు ఇప్పటి వరకూ వెల్లడైన , సంచలనం కలిగించిన కేసుల్లో ఎవరికీ పెద్దగా శిక్షలు పడలేదు. యూపీఏ హయాంలో స్పెక్ట్రమ్ కుంభకోణం, కామన్ వెల్త్ స్కాం, బొగ్గు కుంభకోణం, హెలికాప్టర్ల కుంభకోణం వంటివి చాలా బయిటికి వచ్చాయి. ఎన్డీఏ అధికారంలోకి వచ్చి ఏడేళ్లైనా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే. 59 వేల కోట్ల రూపాయల కొనుగోళ్లకు సంబంధించిన రఫేల్ కథ కూడా అలాగే ముగిసిపోయేది. అయితే ఫ్రాన్స్ రంగంలోకి దిగడంతోనే వణుకు పుడుతోంది.

## చెరువులను వదలని అక్రమార్కులు


విజయనగరం, జూలై 6, (న్యూస్ పల్స్)విజయనగరం జిల్లాలో ఏ చెరువులో గ్రావెల్ కనిపించినా అక్రమార్కులు వదిలిపెట్టడం లేదు. అనుమతులు అక్కర్లేకుండానే ఇష్టానుసారం తవ్వేసి ఎంచక్కా కాసులు కూడేసుకుంటున్నారు. వీరికి రియల్టర్లు... కాంట్రాక్టర్లు... సహకారం అందిస్తుండటంతో వీరి ఆగడాలకు అంతులేకుండా పోతోంది. పోనీ అధికారులు ఏమైనా అడ్డుకుంటున్నారా.. అంటే అదీ లేదు. వారు కూడా 'మామ్మూలు'గానే వ్యవహరిస్తున్నారు. దీనివల్ల ఇటు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పడిపోతోంది సరికదా... ప్రభుత్వ ఆస్తులకు తీరని నష్టం వాటిల్లుతోంది. జిల్లాలో 10,436 చెరువులున్నాయి. ఇందులో దాదాపు 35 శాతానికి పైగా చెరువుల్లోఅడ్డు అదుపు లేకుండా తవ్వేస్తున్నారు. వీరి తవ్వకాల వల్ల చెరువుల మదుములు పాడైపోతున్నాయి. ఈ అక్రమ తవ్వకాల వల్ల మదుములు లోతై కొద్దిపాటి నీరు కూడా పక్కనున్న పొలాలకు వెళ్లట్లేదు. తద్వారా రైతుల భూములు బీళ్లవుతున్నాయి. మరో పక్క వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కడమే వీరి పనిగా ఉంది. జిల్లాలోని మైన్స్ అండ్ మినరల్స్ ఆరుకు పైగా ఉండగా అందులో చాలా మట్టుకు వృద్ధి లేదు. మరో పక్క గ్రావెల్ మాత్రం ఏకంగా పెరిగిపోయింది. 2018?19 సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది ఏకంగా 159 శా తం తవ్వకాలు పెరిగిపోయాయి.ఇది కేవలం కాంట్రాక్టర్లు చేపడుతున్న వివిధ పనులు, రియల్ ఎస్టేట్ల కోసం మా త్రమే! 2018?19లో 47,726 టన్నుల గ్రావెల్‌ను తవి?వతే ఈ ఏడాది ఏకంగా 1,23,704 టన్నుల గ్రావెల్‌ను తవ్వేశారు. 'ఓ పది లోడ్లు మాత్రమే వేసుకుంటాం సార్' అని అధికారులతో ఎంచక్కా మాట్లాడి అనుమతులు తెచ్చుకునే రియల్టర్లు, కాంట్రాక్టర్లు ఆ తరువాత వారి విశ్వరూపం చూపెడుతున్నారు. ఏకంగా రాత్రీ పగలూ తవ్వకాలు జరుపుతునే ఉంటారు. దీంతో చెరువులు, వాగులు, వంకలూ రూపును కో ల్పోతున్నాయి. చాలా చోట్ల విపరీతమయిన లోతును తవ్వేసి వదిలేయడం వల్ల వర్షాకాలంలో నీరు నిండిపోయి అంచనా దొరకక పలువురు చిన్నారులు, యువత అందులో పడి మృత్యువాత పడుతున్నారు. ఇటువంటి సంఘటనలు జిల్లాలో గతంలో పలు చోట్ల చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వివిధ రకాల కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రక్లర్లు తమకు కేటా యించిన పనులను చేస్తూ వాహనాలను జోరుగా నడపడం వల్ల గ్రావెల్, ఇసుక వంటివి రోడ్లపైనే పడుతున్నాయి. ఫలితంగా రోడ్లు బురదమయం కావడం లేదా ఇసుకతో నిండిపోవడం జరుగుతోంది. దీనిపై ప్రయాణించే వాహన చోదకులు అప్పుడప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజలు నడవడానికి కూడా వీలుకాని స్థితిలో ఉన్నాయి.బాడంగి మండలం డొంకినవలసలోని వేర్ హౌసింగ్ గోదాము నుంచి అటు రైల్వే స్టేషన్‌కు ఇటు అంతర్రాష్ట్ర రహదారికి అనుసంధానమైన పక్కా తారు రోడ్డు. కానీ చూడటానికి గ్రావెల్ రహదారిలా కనిపిస్తోంది. కారణం... ఇక్కడ గోదాముల నిర్మాణానికి సమీపంలోని అంబటి బందలో పొక్లెయినర్‌తో తవ్వకా లు జరిపిన గ్రావెల్‌ను ఈ రహదారి మీదుగా తరలిస్తున్నారు. ముందు ఓ పక్కనున్న చాకలి బందలో తవ్వి ఇప్పుడు అవతలి వైపున్న అంబటి బంద నుంచి తవ్వేస్తున్నారు. అందువల్ల ఈ రహదారి దుస్థితి ఇలా తయారైంది.

## పర్యాటక శాఖకు భారీ రాయితీ దిశగా అడుగులు

గుంటూరు, జూలై 6, (న్యూస్ పల్స్)కరోనా బారిన పడి పర్యాటకులను, ఆదాయాన్ని కోల్పోయిన పర్యాటకశాఖ రాయితీలతో జనాన్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. దీనికోసం పర్యాటకాభివృద్ధి సంస్థ అధ్వర్యరలోని హౌటళ్లలో భారీ రాయితీలను ప్రకటించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. ఇరదులో సాధారణ పర్యాటకులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు, పర్యాటక శాఖలో పనిచేసే ఉద్యోగులకు కూడా రాయితీలను ప్రతిపాదించింది. ప్రభుత్వ ఆమోదం లభిరచిన వెంటనే అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పర్యాటక హౌటళ్లలో 40 నుంచి 70 శాతం వరకు ప్రతి రోజూ పర్యాటకులు ఉంటున్నారు. ప్రధానంగా విశాఖ జిల్లా రుషికొరడ, కృష్ణా జిల్లా విజయవాడలోని బెరం పార్క్, పర్యాటక హౌటల్లో 76 శాతం, సూర్యలంక బీచ్, కాకినాడ దగ్గర దిడి, తిరుపతి, మహనంది, అహౌబిలం, శ్రీశైలంలోని హరిత రిసార్ట్లల్లో 60 నురచి 77 శాతం వరకు ఆక్యుపేషన్ ఉండేది. ఇదే సమయంలో విశాఖ నగరం, త్యాడ, అనంతగిరి, అరకు, విజయవాడలోని భవానీ ద్వీపం, నెల్లూరు జిల్లా మైపాడు, రామాయపట్నం, హార్సిలీహిల్స్, కడప జిల్లాలోని గండి, గండికోటల్లోని హౌటళ్లు కూడా ఏభై శాతానికన్నా ఎక్కువగానే ఆక్యుపెన్సీ ఉన్నట్లు తేలిరది. మరో పధ్నాలుగు ప్రాంతాల్లో 40 నురచి 50 శాతం వరకు పర్యాటకుల తాకిడి ఉంది. అయితే కరోనా కారణంగా మార్చి 22 నుంచి లాక్‌డౌన్ అమలులోకి రావడం, పర్యాటక స్థలాలు కూడా మూత పడడంతో పర్యాటక రంగం దెబ్బతింది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రతిపాదనలకు

ఆ శాఖ శ్రీకారం చుట్టింది. ఇరదులో భాగంగానే అన్ని రకాల గదుల్లో సాధారణ పర్యాటకులు, సందర్శకులు, ప్రజలకు 35 శాతం రాయితీ ఇవ్వాలని భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ప్రభుత్వ రరగ సంస్థల్లో పనిచేసే వారికి 50 శాతం రాయితీతోపాటు పర్యాటకశాఖలో పనిచేస్తున్న, పదవీ విరమణ చేససిన వారికి కూడా 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ రాయితీలను ఆరు నెలలపాటు కొనసాగించాలని ప్రతిపాదించారు. దీనివల్ల పూర్తిగా పడిపోయిన ఆదాయాన్ని కొంతవరకైనా పెంచుకునేందుకు అవకాశాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

## పయ్యావులకు పదవీ గండం



అనంతపురం, జూలై 6, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం సంక్షోభంలో ఉంది. క్యాడర్ లో నైరాశ్యం నెలకొని ఉంది. ఈ పరిస్థితుల్లో ధైర్యం నింపాల్సిన సీనియర్ నేతలు సయితం మౌనంగా ఉంటున్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించన నేతలు ఇలా మొహం చాటేస్తే ఎలా అని చంద్రబాబు నిలదీసినట్లు తెలిసింది. ముఖ్యంగా సీనియర్ నేత పయ్యావుల కేశవ్ సైలెన్స్ గా ఉండటంపై చంద్రబాబు మండిపడుతున్నారు.తెలుగుదేశం పార్టీలో పయ్యావుల కేశవ్ సీనియర్. మంచి వాగ్దాటి ఉన్న నేత. తెలుగుదేశం గతంలో విపక్షంలో ఉన్నప్పుడు పార్టీ వాయిస్ ను గట్టిగా విన్పించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా పయ్యావుల కేశవ్ పార్టీ తరుపున గట్టిగా నిలబడ్డారు. కానీ గత రెండేళ్ల నుంచి ఆయన పార్టీకి దూరంగా ఉంటున్నారు. కనీసం ప్రభుత్వం పై విమర్శలు చేసే సాహసం చేయడం లేదు. అమరావతి రాజధానిలో భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రం పయ్యావుల కేశవ్ స్పందించారు. మిగిలిన అంశాలను ఆయన పట్టించుకోవడం లేదు.పయ్యావుల కేశవ్ కు తెలుగుదేశం పార్టీ మంచి విలువ ఇచ్చింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవిని చంద్రబాబు ఇచ్చారు. గట్టిగా వాయిస్ ను విన్పించి అధికార పార్టీని ఇరకాటంలో పెడతారనే చంద్రబాబు పయ్యావుల కేశవ్ కు ఆ పదవి ఇచ్చారు. గంటా శ్రీనివాసరావు లాంటి నేతలు ఆ పదవిని కోరుకున్నా పయ్యావులనే చంద్రబాబు ఎంచుకున్నారు. కానీ రెండేళ్ల నుంచి ఆ పదవిలో ఉండి పయ్యావుల కేశవ్ చేసింది ఏమీ లేదు.దీంతో పీఏసీ ఛైర్మన్ పదవి నుంచి పయ్యావుల కేశవ్ ను తప్పించి మరొకరికి ఇవ్వాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. పయ్యావుల కేశవ్ పార్టీని వీడతారన్న ప్రచారమూ ఇందుకు కారణం కావచ్చు. ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, పీఏసీ ఛైర్మన్ గా సక్రమంగా బాధ్యతలను నిర్వర్తించకపోవడంతో ఆయన స్థానంలో వేరే వారిని నియమించాలని చంద్రబాబు డిసైడ్ అయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## కాకినాడకు మహర్ధశ

కాకినాడ, జూలై 6 (న్యూస్ పల్స్)కాకినాడ డీప్ వాటర్ పోర్టులో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) టెర్మినల్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ముంబైకి చెందిన హెచ్.ఎనర్జీ సంస్థ అనుబంధ సంస్థ ఈస్ట్‌కోస్ట్ కన్సెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈసీపీఎల్) దీనిని నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఆ సంస్థ రెండు దశల్లో సుమారు రూ.5,400 కోట్ల పెట్టుబడి అంచనాతో భారీ ఎల్ఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తొలి దశ పనులు చేపట్టేందుకు ఈసీపీఎల్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది.ఎల్ఎన్‌జీ టెర్మినల్ నిర్మాణానికి భారీ వ్యయం కానుండటంతో.. టెర్మినల్‌ను దీర్ఘకాలం కొనసాగించాల్సి ఉంటుంది. కాకినాడ డీప్‌వాటర్ పోర్టు (కేఎస్‌పీఎల్)ను 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వంతో కేఎస్‌పీఎల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ పైన పదేళ్లపాటు పొడిగించే అవకాశం ఉంది. అయితే, కేఎస్‌పీఎల్ ఏర్పాటై 23 ఏళ్లు గడిచిపోగా.. ఇక 27 ఏళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.ఎల్ఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు చేయడానికి ఈస్ట్‌కోస్ట్ కన్సెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వెనుకంజ వేస్తోంది. కేఎస్‌పీఎల్ కన్సెషన్ సమయం అయినపోయిన తర్వాత కూడా టెర్మినల్ కొనసాగించే విధంగా ఏపీ మారిటైమ్ బోర్డు లేదా కన్సెషన్ పీరియడ్ తర్వాత వచ్చే కొత్త ఆపరేటర్‌తో కొనసాగించడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడంతో ఎల్ఎన్‌జీ టెర్మినల్ తొలి దశ పనులను చేపట్టడానికి ఈసీపీఎల్ ముందుకొచ్చింది.కాకినాడ డీప్ వాటర్ పోర్టులో తొలి దశలో రూ.1,600 కోట్ల ఎల్ఎన్‌జీ టెర్మినల్, రూ.200 కోట్లతో ఎల్‌సీఎన్‌జీ స్టేషన్స్ నిర్మించే విధంగా ఏపీ మారిటైమ్ బోర్డుకు ఈస్ట్‌కోస్ట్ సంస్థ ప్రతిపాదనలు పంపింది. రెండో దశలో మరో రూ.3,600 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. కన్సెషన్ అగ్రిమెంట్‌పై స్పష్టత రావడంతో వర్షాకాలం తర్వాత ఈసీపీఎల్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోందని ఏపీ మారిటైమ్ బోర్డు వివరించారు. 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఎల్ఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు చేస్తుండగా..

దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉపాధి లభిస్తుంది.ఏటా 1 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీ సరఫరా చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యాట్ రూపంలో ఏటా రూ.1,200 కోట్ల ఆదాయంతో పాటు కాకినాడ డీప్ వాటర్ పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న వాటా రూపంలో మరో రూ.100 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ మధ్యనే గంగవరం పోర్టులో అత్యధిక వాటా కొనుగోలు చేసిన అదానీ గ్రూపు కూడా అక్కడ భారీ ఎల్ఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు మురళీధరన్ తెలిపారు. ఈ రెండు టెర్మినల్స్ అందుబాటులోకి వస్తే రాష్ట్ర ఖజానాకు వచ్చే15 ఏళ్లలో వ్యాట్ రూపంలో రూ.50 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు

## కాసులు కురిపిస్తున్న పంటలు

అనంతపురం, జూలై 6, (న్యూస్ పల్స్)కరువు కాటకాలకు చిరునామాగా ఉన్న అనంతపురం జిల్లా రెండేళ్లుగా ఉద్యాన సిరులకు నిలయంగా మారింది. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో పండ్ల తోటల రైతులు కష్టాల నుంచి గట్టెక్కి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఆపిల్, కివీ లాంటి నాలుగైదు పంటలు మినహాయిస్తే అన్నిరకాల పండ్ల తోటలు, పూలు, కూరగాయలు, ఔషధ, సుగంధ పంటలు పండిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తున్నారు. 2.02 లక్షల హెక్టార్ల భారీ విస్తీర్ణంలో పండ్లు, పూలు, కూరగాయల వంటి ఉద్యాన తోటలు జిల్లాలో విస్తరించాయి. ఏటా సరాసరి 50 లక్షల నుంచి 52 లక్షల టన్నుల వరకు ఫలసాయం వస్తుండగా.. తద్వారా ఏటా రూ.10 వేల కోట్లకు పైగా టర్నోవర్ జరుగుతున్నట్టు ఉద్యాన శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. చినీ ద్రాక్ష, దానిమ్మ, బొప్పాయి, సపోటా, వక్క, చింత, రేగు, బెండ, గులాబీ, కనకాంబరం తోటల విస్తీర్ణం పరంగా అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండగా.. అరటి, మామిడి, కర్బూజా, కళింగర , మిరప, టమాటా, వంగ, ఉల్లి, బంతి తదితర తోటల సాగులో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇటీవల జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు అరటి ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కడి పండ్ల ఉత్పత్తులు ఢిల్లీలోని ప్రధాన మార్కెట్ అజాద్‌పూర్ మండీతో పాటు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా లాంటి ఉత్తరాది రాష్ట్రాలు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లకూ వెళ్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జిల్లాలో ఉద్యాన విప్లవం మొదలైంది.

## గుంటూరుకు భారీగా అమాత్యులు

గుంటూరు, జూలై 6, (న్యూస్ పల్స్)దిగో పులి.. అంటే ఇదిగో తోక అన్నట్టుగా ఉంది.. గుంటూరు జిల్లాకు చెందిన వైసీపీ నేతల పరిస్థితి. త్వరలోనే సీఎం జగన్ మంత్రి వర్గాన్నిప్రక్షాళన చేస్తారనే వార్తలు హల్‌చల్ చేస్తున్న సమయంలో ఇక్కడి నేతలు.. మాకే మంత్రి పదవి వస్తుందంటే మాకే వస్తుందని ఆశలు పెట్టుకోవడంతోపాటు.. పెద్ద ఎత్తున తమ అనుచరులతో ప్రచారం కూడా చేయించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రచారం పీక్ స్టేజ్‌కి వెళ్లిందని అంటున్నారు పరిశీలకులు. గుంటూరు జిల్లాలో వైసీపీకి సీనియర్లు.. జూనియర్ నేతలు చాలా మందే ఉన్నారు. వీరంతా కూడా కేబినెట్ పైనే ఆశలు పెట్టుకున్నారు.గుంటూరు జిల్లాలోని మాచర్ల నుంచి నాలుగు సార్లు వరుసగా గెలుస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇప్పటికైనా తనకు తగిన గుర్తింపు లభిస్తుందని అనుకుంటున్నారు. రాజధాని రగడ సమయంలో ఆయన కారుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆ సింపతి కలిసి వస్తుందని.. తనకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని అనుకుంటున్నారు. ఇదే విషయాన్ని ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నారు. ఇక, సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి దివంగత స్పీకర్ కోడెల శివప్రసాద్‌పై విజయం దక్కించుకున్న వైసీపీ ఫైర్ బ్రాండ్ నాయకుడు.. అంబటి రాంబాబు కూడా ఈ క్యూలో ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి.. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో తనకు కూడా మంత్రి పదవి దక్కుతుందని ఆశలు పెట్టుకున్నారు.అదే సమయంలో గుంటూరు జిల్లాలోని చిలకలూరి పేట నుంచి తొలిసారి విజయం దక్కించుకున్న విడదల రజనీ అయితే.. ఏకంగా .. తనకు మంత్రి పదవి కన్ఫర్మ్ అయిపోయినట్టు ప్రచారం చేస్తున్నారు. నిజానికి ఆమె గతంలోనే కేబినెట్‌లో సీటు కోసం ప్రయత్నాలు చేశారు. అయితే.. అప్పట్లో ఆమెకు అవకాశం చిక్కలేదు. అయితే.. ఇప్పుడు గ్యారెంటీ అని ఆమె అనుచరులతో ప్రచారం చేయించుకోవడం బ్యానర్లు.. పోస్టర్లు వేసుకోవడం గమనార్హం. బీసీ + మహిళా కోటాలో ఆమె హడావిడి చేస్తున్నారు.అదేవిధంగా ప్రస్తుతం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కోన రఘుపతి కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కలేదు.. కనుక తనకు గ్యారెంటీ అని ప్రచారం చేస్తున్నారు. ఇక, గుంటూరు జిల్లాలో గత ఎన్నికల సమయంలో జగన్ ఆదేశాలతో టికెట్లు త్యాగం చేసి.. పోటీ నుంచి తప్పుకొన్న వారు కూడా మంత్రి వర్గం రేసులో ముందున్నారు. వీరిలో చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే కమ్మ సామాజిక వర్గానికి చెందిన మర్రి రాజశేఖర్ కూడా ముందు వరుసలో ఉన్నారు. అదేవిధంగా ఇటీవల ఎమ్మెల్సీ అయిన.. వెస్ట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన లేళ్ల అప్పిరెడ్డి కూడా మంత్రి వర్గంలో సీటుపై ఆశలు పెట్టుకున్నారు. లేళ్ల అప్పిరెడ్డికి జగన్ దగ్గర ఉన్న పలుకుబడి కూడా బాగానే వర్కవుట్ అవుతుందని ఆయన వర్గం ప్రచారం చేస్తోంది.ఇవన్నీ ఇలా ఉంటే.. గత ఎన్నికల్లో టీడీపీ నేత, చంద్రబాబు తనయుడు.. లోకేష్‌ను ఘోరంగా ఓడించిన మంగళగిరి ఎమ్మెల్యే.. ఆళ్ల రామకృష్ణా రెడ్డి కూడా ఈ రేసులో ఉన్నారు. ఈయనకు అప్పట్లోనే జగన్ మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆయన కూడా కేబినెట్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి గుంటూరు జిల్లాకు గతంలో ఇద్దరికి మాత్రమే జగన్ మంత్రి పదవులు ఇచ్చారు. ఒకరు సుచరిత కాగా, మరొకరు మోపిదేవి వెంకట రమణ. ఈయనను రాజ్యసభ కు పంపించారు. దీంతో ఈ పదవి ఖాళీఅయింది.

## కరోనా వారియర్స్ కు అవార్డులు

విశాఖపట్నంకరోనా మహమ్మారి విజృంభణకు భయపడకుండా ప్రజలకు వివిధ రంగాల్లో సేవలందించిన వారిని న్యూ హోప్ ఫౌండేషన్ గుర్తించి సత్కరించడం ఎంతో గొప్ప విషయమని శాసనమండలి సభ్యుడు పీ.వీ.ఎన్ మాధవ్ అన్నారు. అయన నివాసంలో న్యూ హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ మంచా నాగ మల్లీశ్వరి ఆధ్వర్యంలో కరోనా వారియర్స్ అవార్డు పోస్టర్ ను విడుదల చేసారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమంది సేవలందించారన్నారు. అటువంటివారిని సత్కరించడానికి మల్లేశ్వరి ముందుకురావడం ఆనందంగా ఉందన్నారు.

## అమరావతి ప్లస్సా, మైనస్సా

విజయవాడ, జూలై 6, (న్యూస్ పల్స్)చ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు అనేక రకాల ఇబ్బందులు కలగనున్నాయి. ఎన్నికల్లో గెలుపోటములను అవే డిసైడ్ చేయనుండటంతో చంద్రబాబులో కలవరం నెలకొంది. ఇందులో ప్రధానంగా అమరావతి అంశం ఆయనకు అడ్డంకిగా మారనుందన్నది వాస్తవం. అమరావతి రాజధాని మరోసారి చంద్రబాబును అధికారంలోకి రాకుండా చేస్తుందన్న విశ్లేషణలు విన్పిస్తున్నాయి.2014లో అధికారంలోకి రాగానే రాజధానిగా అమరావతిని చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రం మధ్యలో ఉంది కాబట్టి దీనికి పెద్దగా ఎవరూ అభ్యంతరం తెలపలేదు. అదే సమయంలో అన్ని అమరావతి ప్రాంతానికే కేటాయించడంతో ఇతర ప్రాంతాల్లో అసంతృప్తి ఉంది. కనీసం హైకోర్టును కర్నూలుకు తరలిస్తే సరిపోయేది. కర్నూలుకు హైకోర్టు ఇవ్వాలని ఉద్యమాలు జరిగినా చంద్రబాబు పెద్దగా పట్టించుకోలేదు. ఇక అమరావతిపై హడావిడిచేశారు. గ్రాఫిక్స్ ను చూపెట్టారు. కానీ తన టర్మ్ పూర్తయ్యేసరికి తాత్కాలిక భవనాలే అక్కడ మిగిలాయి.దాదాపు అన్ని సంస్థలు అమరావతికే కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలకు కొంత ఇబ్బందిగా మారింది. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులను ప్రతిపాదించారు. దీనికి అన్ని ప్రాంతాల ప్రజలు స్వాగతించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. అయినా చంద్రబాబు మాత్రం ఇప్పటికీ అమరావతి రాజధానిని పట్టుకునే వేలాడుతున్నారు. ప్రపంచలోనే అత్యుత్తమ రాజధానిని చేస్తానంటూ ఇప్పటికీ చెబుతున్నారు.ఇది వచ్చే ఎన్నికలకు చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారనుందని చెబుతున్నారు. అమరావతి రాజధాని కోసం కనీసం గుంటూరు, విజయవాడ ప్రజలు కూడా టీడీపీకి అండగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడలేదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇంత జరిగినా చంద్రబాబు మాత్రం రాజధాని అమరావతిపై తన స్టాండ్ ను మార్చుకోలేదు. పైగా న్యాయరాజధాని, పరిపాలన రాజధానిని చంద్రబాబు అడ్డుకుంటున్నారని వైసీపీ ప్రచారం చేస్తుంది. న్యాయస్థానాల ద్వారా మూడు రాజధానులను టీడీపీ అడ్డుకుంటుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రభావవం 2024 ఎన్నికల్లో ఖచ్చితంగా ఉంటుందన్నది విశ్లేషకుల అంచనా.


# కాంగ్రెస్ లో కలివిడిగా రేవంత్

హైదరాబాద్, జూలై 6, (న్యూస్ పల్స్)టిపిసిసి అధ్యక్షుడుగా నియమితుడైన రేవంత్‌రెడ్డి వరుసగా కాంగ్రెస్ సీనియర్లను కలుస్తున్నారు. అయితే వారిలో హృదయపూర్వకంగా అభినందించిన వారు తక్కువేనని చెప్పాలి. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి వుండాలనీ, ఒకసారి నియామకం జరిగాక ఎవరు పదవిలోకి వచ్చినా సహకరించాలని ఇలా మాట్లాడిన వారే ఎక్కువ.మరీ బయిటపడి వ్యతిరేకత వెళ్లగక్కిన కోమటిరెడ్డి వెంకటరెడ్డివంటివారు పైనుంచి ?ల అక్షింతలు పడ్డాక మౌనం దాల్చారే గాని మనసు మార్చుకున్నట్టు కనిపించదు.తమ వారినే గాక బయిటి సీనియర్లనూ కలుస్తున్న రేవంత్ కొందరినిపార్టీలోకి ఆకర్షిస్తారని అనుకుంటుంటే ఇలాటి అయిష్టులు బయిటకు వెళతారా అన్నది కూడా ఒక వూహాగానంగావుంది. ముఖ్యమంత్రి కెసిఆర్‌పైన టిఆర్‌ఎస్‌పైన రేవంత్ సంధిస్తున్న బాణాలకు అధికార పార్టీ కూడా దీటుగానే జవాబిస్తున్నది.ఉత్తమ కుమార్ పోయి ఉత్తర కుమారుడు వచ్చాడని గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.కెసిఆర్ నుంచి గుంజుకోవలసిన సమయం వచ్చిందని ఆయన అంటే ఇదేవైనామూటా అనిఎంఎల్ఎ దానంనాగేందర్‌జవాబిచ్చారు.తాను కాంగ్రెస్‌లోచేరతాననే వూహాగానాలను కూడా ఖండిరచారు. రేవంత్ బిజెపిపైన విమర్శలు చేస్తున్నా సహజంగా కేంద్రీకరణ కెసిఆర్‌పైనే వుంటుంది. తాను దూకుడుగానే వుంటాననీ, పదునుగా మాట్లాడతాను గాని అసభ్యంగా మాట్లాడబోనని రేవంత్ వివరించారు.అయితే కాంగ్రెస్ బిఫారంపై గెలిచి పార్టీ మారితే రాళ్లతో కొట్టి చంపాలనీ గుండెల్లో గునపం గుచ్చాలని ఆయన ఇంటర్వ్యూలో చెప్పడం రకరకాల వ్యాఖ్యలకు దారితీసింది. ఫిరాయింపు దారులకు సంబంధించి అనర్హత చట్టంవుంది. దాన్ని సభాపతులు సకాలంలో వినియోగించని మాటనిజమే. అయినా ఈ




విషయంలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు తాజాగా కూడా తీర్పునిచ్చింది.ఆ మాటకొస్తే రేవంత్ స్వయంగా టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చారు. అలాటి వ్యక్తి ఏకంగా రాళ్లతోకొట్టి చంపడం వంటి మాటలు వాడటం ఎలా చెల్లుతుంది? అధికారపార్టీ కాకున్నా ఆ సమయంలోటిడిపి కన్నా కాంగ్రెస్‌కే అవకాశం ఎక్కువన్న అంచనా అందుకు కారణమని అందరికీ తెలుసు. నిజంగానే ఆయన ఆశ ఫలించి 2018శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయినా 2019 ఎన్నికల్లో లోక్‌సభకు ఎన్నికైనారు. వచ్చినప్పటినుంచి పార్టీలోచురుగ్గా పనిచేస్తూ తనకంటూ ఒక అనుచరవర్గాన్ని మీడియా సోషల్‌మీడియా పునాదిని పెంచుకున్నారు.

## తిరుపతి నుంచి బరిలోకి పవన్



తిరుపతి, జూలై 6, (న్యూస్ పల్స్)జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2024 ఎన్నికలకు ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే ఈసారి తాను ఒకచోట నుంచే పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఒక క్లారిటీకి వచ్చినట్లు చెబుతున్నారు. గతంలో మాదిరిగా రెండు చోట్ల పోటీ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ఆయన ఈసారి తిరుపతి అసెంబ్లీ నుంచి పోటీ చేయాలని డిసైడ్ అయినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది.2019 ఎన్నికల్లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు. తాను కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి పోటీ చేశారు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ గత ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసినట్లు భావించాల్సి ఉంటుంది. కమ్యునిస్టులు, బీఎస్పీకి పెద్దగా బలం లేకపోవడంతో పవన్ కల్యాణ్ తన సొంత బలంతోనే బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఖచ్చితంగా అసెంబ్లీలోకి అడుగుపెడతారని అందరూ భావించారు.పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, విశాఖలోని గాజువాక నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేశారు. అయితే జగన్ ప్రభంజనంతో పోటీ చేసిన రెండు స్థానాల నుంచి పవన్ కల్యాణ్ ఓటమి పాలయ్యారు. ఇది పవన్ కల్యాణ్ సయితం ఊహించినది. ఓటమికి గల కారణాలను పవన్ కల్యాణ్ విశ్లేషిస్తే.. అక్కడ కార్యకర్తలు బలంగా ఉన్నా ఓట్లు మాత్రం తనకు అనుకూలంగా పడలేదని తేలింది. దీనికి తోడు రెండు చోట్ల అక్కడ గెలుస్తారు అన్న ధీమాతో నిర్లక్ష్యం వహించడం కూడా ఒక కారణం. అయితే ఈసారి తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు.గతంలో మాదిరిగా రెండుస్థానాల్లో పోటీ చేసి ఓటమి పాలు కాకూడదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఇందుకోసం ఆయన తిరుపతిని ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. తిరుపతిలో వైసీపీ వీక్ గా ఉంది. టీడీపీ కూడా అనుకున్నంత బలంగా లేదు. ఈ పరిస్థితుల్లో తాను జనసేన నుంచి బరిలోకి దిగితే విజయం ఖాయమని పవన్ కల్యాణ? భావిస్తున్నారని తెలిసింది. అందుకే ఆయన తిరుపతిని ఎంచుకున్నారు. కరోనా తీవ్రత తగ్గగానే ఆయన తొలి పర్యటన తిరుపతి ఉండనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో తిరుపతి స్థానం నుంచి పోటీ చేయబోతున్నట్లు క్లారిటీ వచ్చేసింది.

## తాళ్లపూడిలో మంత్రి వనిత పర్యటన

కొవ్వూరు జూలై 6, (న్యూస్ పల్స్ పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ రైతు భాందవుడుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల పాలిట వ్యవసాయాన్ని పండుగగా చెయ్యడం జరిగిందని అన్నారు. మంగళవారం ఉదయం తాడిపూడి ఎత్తిపోతల పథకం కింద ఖరీఫ్ సాగు కోసం 1,57,544 ఎకరాల ఆయకట్టు కు నీతిని మంత్రి విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అండగా మన ప్రభుత్వం నిలిచిందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించి , వారికి భరోసాగా నిలుస్తున్నామన్నారు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ, సంక్షేమ పాలనను అందించడం జరుగుతోందని మంత్రి తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ఎడమ కాలువ కింద 14 మండలాల్లోని 135 గ్రామాల పరిధిలోని 2,06,600 ఎకరాల ఆయకట్టు కు సాగునీటి అందించాలనే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్ సీజన్లో 1,57,544 ఎకరాల ఆయకట్టు కు సాగునీరు అందించడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరో 50 వేల ఎకరాల కు నీరు అందించడానికి సిద్ధం గా ఉన్నామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది కొత్తగా మరో 5 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నా మన్నారు. వైఎస్సార్ ఆశయాలను ఆయన కుమారుడిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నట్లు గోపాలపురం శాసన సభ్యులు తలారి వెంకట్రావు పేర్కొన్నారు. గోపాలపురం వద్ద హెచ్ పి గ్యాస్ లైన్ సమస్యను పరిష్కరించి, మరో 5 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించడం జరుగుతోందని తెలిపారు. ఈ ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం అని, ఆర్బికే ల ద్వారా ఎరువులు, విత్తనాలు అందించి అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మునిసిపల్ ఛైర్ పర్సన్ భవన రత్నకుమారి, ఏ ఎంసీ ఛైర్మన్ వి. గంగాధర్ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు ఎస్సి బి. శ్యాం ప్రసాద్, ఈఈ లు బి.ఏసుబాబు, కె. శేషుబాబు, డి ఇ లు వి.పెద్దిరాజు, పి.ధనుంజయ్, తహశీల్దార్ ఎమ్. నరసింహమూర్తి, తాడిపూడి సర్పంచ్ నామ శ్రీనివాసులు, ఆరికిరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి చెరువులో భారీ చేపలు

ఒంగోలుజూలై 06 సాధారణంగా నదుల్లో, సముద్రంలో భారీ చేపలు జాలర్లకు దొరుకుతుంటాయి. కానీ మంచి నీటి చెరువులో భారీ చేపలు దొరకడం ఎప్పుడైనా చూశారా? మంచి నీటి చెరువులో మహా అయితే 10 నుంచి 15 కిలోలు ఉన్న చేపలు దొరకడమే అరుదు. అలాంటిది ఏకంగా 20 నుంచి 30 కిలోల బరువైన చేపలు దొరికితే! కానీ, ఇక్కడి చెరువులో ఎటు చూసినా అంతేస్థాయి చేపలు పట్టుబడుతున్నాయి. ప్రకాశం జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలోని మంచినీటి చెరువులో 30 కిలోల బరువున్న చేపలు చిక్కి అందరినీ అశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ప్రకాశం జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలో మంచినీటి చెరువు ఉంది. అందులో సహజసిద్ధంగా పెరిగిన చేపలను మూడేళ్ల తర్వాత వేలం ద్వారా విక్రయించారు. పాటపాడుకున్న కాంట్రాక్టర్ జాలర్లతో చేపలు పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒక్కసారిగా భారీ సైజులో చేపలు వలలో పడ్డాయి. 32 కిలోల వరకూ ఉన్న చేపలు పదికిపైగా దొరికాయి. చెరువులో చిక్కిన ప్రతి చేప కూడా పది కిలోలకు పైనే ఉండటం ఆశ్చర్యం. ముఖ్యంగా వీటిలో 30 కిలోలు ఉన్న చేపలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. మంచినీటి చెరువుల్లో సహజసిద్ధంగా పెరిగే చేపల కంటే భిన్నంగా, దాదాపుగా ముప్పై కిలోల బరువు తో పాటుగా అతి పెద్ద పరిమాణం కలిగిన చేపలు వలలకు చిక్కుతుండటంతో గ్రామస్థులు వీటిని కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు.గ్రామంలో గడచిన ఐదు దశాబ్దాల కాలంగా మంచి నీటి చెరువులో చేపలు సహజ సిద్ధంగా పెరుగుతుం టాయని గ్రామస్థులు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం చెరువులోని చేపలు గతంలో ఎప్పుడూ చూడని విధంగా భారీ పరిమాణంలో లభ్యం కావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుందని అంటున్నారు. ఇలా ఒక్కటి కాదు.. రెండు కాదు.. చెరువులో పెద్ద మొత్తంలో చేపలు లభ్యం కావడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఈ విషయం ఆ నోటా ఈ నోటా పొక్కడంతో వీరన్నపాలెం గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సైతం

# నేటి యువతకు ఆర్ష సంపద అందించాలి

**అదనపు ఈవో ఏ.వి.ధర్మారెడ్డి**

**- శ్రీరామ విజయోత్సవ సంకీర్తనలతో మార్మోగిన వసంత మండపం**

**- శ్రీరామ రావణ యుద్ధం సర్గల పారాయణం**

తిరుమల జూలై 06 నేడు మనం మర్చి పోతున్న ఆర్ష సంపదలైన రామాయణం, మహా భారతం, భాగవతం, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలను యువతకు అందించేందుకు టిటిడి ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అదనపు ఈవో శ్రీ ఎ.వి.ధర్మారెడ్డి ఉ ద్ఘాటించారు. తిరుమలలోని వసంత మండపంలో మంగళవారం రామాయణంలోని యుద్ధకాండ రావణ సంహారం సర్గల పారాయణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ ధర్మాన్ని ఆచరించే వారిని ధర్మమే కాపాడుతుందనే విషయం రామాయణం మనకు తెలుపుతున్నదన్నారు. అటువంటి ధర్మాన్ని శ్రీరాముడు ఆచరించటం వలన బలవంతుడైన రావణుడు నాశనమైనట్లు చెప్పారు. కావున చెడుపై మంచి ఏప్పుడూ విజయం సాధిస్తుందని రామాయణం ద్వారా తెలుస్తున్నదన్నారు. ఏవిధంగానైతే దుష్ట రావణుడి సంహారం ఈ రోజు అత్యద్భుతంగా పండితుల చేత యుద్ధకాండ పారాయణం ద్వారా జరిగిందో, అదేవిదంగా ప్రపంచ దేశాలను పట్టి పీడిస్తున్న కరోనా మహమ్మరి కూడా త్వరలో అంతమై పోతుందనే ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ధర్మాన్ని ఆచరించండి కరోనాను తరిమి కొటండి అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరు ధర్మ బద్ధమైన జీవనాన్ని జీవిస్తూ శ్రీవారి అనుగ్రహనికి పాత్రులు కావాలన్నారు. ఇదేవిధంగా నాదనీరాజనం వేదిపై శ్రీ భగవద్గీత పారాయణంలో చివరి రోజు శ్రీమహా విష్ణువు విశ్వరూప దర్శనం అవిష్కరించి భక్తులకు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులు, వేద పండితులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ శ్రీ కుప్పా శివసుబ్రమణ్య అవధాని మాట్లాడుతూ కరోనా వైరస్ నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలని శ్రీవారిని ప్రార్థిస్తూ జూన్ 11వ తేదీ నుండి తిరుమలలోని వసంత మండపంలో యుద్ధకాండ పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం రావణ సంహారంలో 109 నుండి 114 వరకు ఉ న్న 270 శ్లోకాలను పారాయణం చెసిన్నట్లు చెప్పారు. ఇందులో 111వ సర్గ 14వ శ్లోకంలో శ్రీ రామచంద్రమూర్తి రావణునిపై బాణం ఎక్కు పెట్టడంతో ప్రారంభమై, 19వ శ్లోకంలో వధించడంతో పూర్తవుతుందన్నారు. మానవులుగా జన్మించి రాక్షస భావాలను పొందకూడదన్నారు. ప్రతి రోజు రావణ సంహారం శ్లోకాలు పారాయణం చేయడం వలన అష్టైశ్వర్యాలు కలిగి కుటుంబం అంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉంటారని వివరించారు. అనంతరం రావణ సంహారం సందర్భంగా మహిళలు, వేద పండితులు, అర్చకులు, అధికారులు స్వామివారికి ప్రత్యేక మంగళ హరతులు సమర్పించారు. ఆకట్టుకున్న సెట్టింగులు : టిటిడి గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో అశోకవనంలో సీతమ్మవారు, ఆంజనేయస్వామివారి సెట్టింగ్ ఏర్పాటు చేశారు. రామరావణ యుద్ధం సందర్భంగా హనుమంత వాహనంపై కత్తి, గధ, విల్లు, ఈటే వంటి పంచ ఆయుధాలు, అస్త్రలు ధరించిన శ్రీరామచంద్రమూర్తి, అశ్వ వాహనంపై లక్ష్మణస్వామివారు, విల్లంబులతో యుద్ధం చేస్తున్న పది తలల రావణుడు, యుద్ధ సన్నివేశాలతో ప్లెక్సీలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ప్రవేశ ద్వారం ముందు విష్వక్సేనులవారు, ఆయుధాలు ధరించిన ఆంజనేయస్వామివారి విగ్రహలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామ విజయోత్సవ కీర్తనలతో పులకించిన సప్తగిరులు పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారు రచించినశ్రీరామ విజయ కీర్తనలను అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ మధుసూధనరావు బృందం " అనుచు రావణుసేన లటు భ్రమయుచు........" , " ఎదురా రఘుపతికి నీ విటు రావణా ..... " కీర్తనలను సుమధురంగా ఆలపించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సాంప్రయదాయ వాయ్యిదాలతో పాటు ధమరం, టకోరా, జాలర్లు వంటి ప్రత్యేక వాయిద్యాలతో నగభోతుగానంతో సంకీర్తనలకు సంగీతాన్ని అందించారు.

# దేశమంతా జగన్ వైపు చూస్తోంది

**నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి**

నెల్లూరు జూలై 06 దేశమంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైపు, ఆంధ్ర ప్రదేశ్ వైపు చూస్తోందని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరులో 41, 42 డివిజన్లలో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ రెండు డివిజన్లలోని లబ్ధిదారులకు ఆయన పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన, సంక్షేమ కార్యక్రమాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని కితాబును ఇచ్చారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో 97 శాతం అమలు చేశారని పేర్కొన్నారు. జిల్లాలో 30 వేల ఇంటి స్థలాలు ఇస్తున్నామని తెలిపారు. పట్టణాల్లో పేదలకు స్థలాలు కొనడం సాధ్యంకాదని, అంకణం లక్ష రూపాయల వరకు పలుకుతోందని, అందుకే కరోనా సమయంలో ఆదాయం లేకున్నా ఇళ్లస్థలాలు ఇస్తున్నామని తెలిపారు. ఇది పేదలకు స్థిరాస్తి అవుతుందని, బిడ్డలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పెన్షన్లు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్య ,ఆరోగ్యం మీద మన రాష్ట్రమే ఎక్కువగా ఖర్చు పెడుతోందని పేర్కొన్నారు. వయసులో చిన్నవాడైనా జగన్మోహన్రెడ్డిని 20 ఏళ్ల పాటు సీఎంగా కొనసాగేందుకు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాల్లో విజయ డైరీ ఛైర్మన్ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, చాట్ల నరసింహారావు, మధు, మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, మైనారిటీ నాయకులు హంజా హుసేని, యస్ఆర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్క్ లేనిదే - ప్రవేశం లేదు

ఆదోని మున్సిపల్ కార్యాలయం నుండి బీమా సర్కిల్ వరకు మాస్క్ ధరించకపోతే వాహనాల్లో ప్రయాణం లేదు అనే కార్యక్రమం ద్వారా మంగళవారం ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మాస్క్ ధరించకపోతే వాహనాలు నడపరాదు అన్నారు. బస్సుల్లో, ఆటోలో ఇతర వాహనాల్లో మాస్క్ ధరించకపోతే ప్రయాణికులుకు అనుమతి లేదన్నారు. సామాజిక దూరం పాటిస్తూ చేతులు సబ్బుతో/శానిటైజర్ కడుక్కుంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొంతమంది వాహనదారులు మాస్క్ లేకుండగా ప్రయాణం చేస్తున్న వారికి స్వయంగా ఆర్డీవో వారికి మాస్కు ధరించి మాస్క్ యొక్క ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆర్జివి కృష్ణ, ట్రాఫిక్ సీఐ లక్ష్మయ్య, డిప్యూటీ తాసిల్దార్ రజినికాంత్ రెడ్డి. మున్సిపల్ , పోలీస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కాన్వాయ్ అడ్డగింత

**ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి**

**విద్యాశాఖ మంత్రికి విద్యార్థి, యువజన సంఘాల నిరసన సెగ**

అనంతపురం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని, కొత్త జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని మంగళవారం నాడు అనంతపురము జిల్లాకు విచ్చేసిన విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గారి పర్యటనను అడ్డగించి తమ నిరసన తెలియజేసిన విద్యార్థి,యువజన సంఘాల నాయకులు,ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మనోహర్, ఎస్ఎఫ్ఐ సూర్య చంద్ర, డివైఎఫ్ఐ రమేష్, ఎన్ ఎస్ యు ఐ పులి రాజు, పిడిఎస్ యు వీరేంద్ర మాట్లాడుతూ తక్షణం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలకు కొత్త జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వంగా వైసీపీ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో నిరుద్యోగతను నిర్మూలిస్తామని, కరువు జిల్లాలో వలసలను నివారిస్తామని గొప్పలు పలకి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టిన అనంతరం నిరుద్యోగుల జీవితాలను విచ్ఛిన్నం చేసే విధంగా వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారు వ్యవహరిస్తున్నారన్నారు, ఇప్పటికే దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు,విద్యార్థి, యువజన సంఘాలు ఆవేదనతో రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే కనీసమైన చలనం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించటం చాలా బాధాకరం అన్నారు, ఉద్యమాలు చేసే వారి పైన ప్రశ్నించే తత్వాన్ని అణచి వేయాలనే ధోరణితో ప్రజాస్వామ్య స్వేచ్ఛను కూని చేసే విధంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఆలోచించి ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలకు కొత్త జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పరమేష్, ఏఐఎస్ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి రమణయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు

## సీతానగరంలో చెలరేగుతున్న ఇసుక మాఫియా



రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం సింగవరం కైలాసగిరి ఇసుక ర్యాంపు నుండి యదేచ్ఛగా అక్రమ బొండు ఇసుకతో పాటు ఇసుక అనధికారికంగా తరలిపోతుంది. అధికార పార్టీ నేతల కనుసందళ్ళోనే ఇదంతా తరలి పోతుందనే ఆరోపణలు ఉన్నాయి. బొండు ఇసుక తీసుకు వెళ్లాలంటే సవాలక్ష నిబంధనలు ఉన్నాయి. తాసిల్దార్,మైన్స్ అధికారుల అనుమతి తప్పనిసరి కానీ,ఈ బొండు ఇసుక మాఫియా రకరకాల సాకులు చెప్పి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు మెరక వేయడానికి అంటూ వీఆర్వోలకు చేతులు తడుపుతున్నారనే ఆరోపణలు ప్రజల్లో గుప్పుమంటున్నాయి. అక్రమ మార్గాన్ని సక్రమం చేసే మార్గంగా నియోజకవర్గ నాయకులు చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు అంటున్నాయి. ఈ మాఫియాను అడ్డుకునే ప్రయత్నం చేసే వారిపై దాడులు చేయడానికైనా వెనుకాడటం లేదని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వ అధికారులు ఎటువంటి అనుమతులు జారీ చేయకుండానే రాత్రి పగలు రోడ్డు పక్క ప్రాంతాల వారికి నిద్ర లేకుండా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ ఆర్.ఐ గానీ,పోలీస్ అధికారులు గానీ ఏ పర్మిషన్లతో ఈ బొండు ఇసుక రవాణా చేస్తున్నారనే అడిగిన దాఖలాలు కనబడటం లేదని ప్రజలు అంటున్నారు. ఉచితంగా రాజన్న స్థలాల కంటూ మాయ మాటలు చెపుతూ దళారులు లక్షల రూపాయల సొమ్ములు చేసుకుంటున్నారని కొందరు అంటున్నారు. ఏది ఏమైనా రోజురోజుకూ ఈ ఇసుక మాఫియా ఎక్కువైపోతుంది అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మాఫియా ఆగడాలను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

## రోడ్డు ప్రమాద బాధితుడిని ఆదుకున్న ఎమ్మెల్యే ఎంపీలు

తిరుపతి జూలై 06 ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడిని ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్, కలిసి కాపాడిన సంఘటన 150 బైపాస్ రోడ్ రామాపురం కూడలి వద్ద మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం చంద్రగిరి నియోజకవర్గం ముంగిలి పట్టు, పంచాయతీ కొత్త పల్లి గ్రామంలో తిరుపతి నగర వాసులకు కేటాయించిన జగనన్న ఇండ్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా రామచంద్రాపురం కూడలి వద్ద ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడిని వాహనంలో వెళ్తూ గమనించిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, నగర మేయర్ డాక్టర్ శిరీష, తీవ్ర రక్త గాయాలు అయిన యువకుడిని దగ్గరుండి 108 వాహనంలో చికిత్స నిమిత్తం తరలించారు వీటితో పాటు ఉప మేయర్ ముద్ర నారాయణ, కో ఆప్షన్ సభ్యులు శ్రీదేవి ఉన్నారు

## గాజువాకలో అరుణ్ సింగ్ పర్యటన

విశాఖపట్నం భారతీయ జనసంఘ్ మోర్చా వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాదు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బిజేపి గాజువాక కన్వీనర్ కన్నంరెడ్డి నర్సింగరావుఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ పాల్గోన్నారు. శ్యామ్ ప్రసాదు చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు సోము వీర్రాజు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్ , మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మేకపాటి రవీంద్ర, సూర్యనారాయణ రాజు,సుహాషిణి, సిరసపల్లి నూకరాజు, బొండా ఎల్లాజీ పాల్గోన్నారు.



ఆళ్లగడ్డ :: ( విభారె న్యూస్) :: ఆళ్లగడ్డ మునిసిపాలిటి పరిధిలో లోని ఎంపిడిఓ గ్రామ సచివాలయ పరిధిలోని వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా లబ్ధిదారుకు బీమా మొత్తం అందజేయడం జరిగింది. ఇటీవల మరణించిన మృతుడు వెంకట రెడ్డి భార్య వెంకట సుబ్బమ్మకు పదివేల రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంఛార్జి కమిషనర్ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ మిగిలిన భీమా మొత్తం కూడా అతి త్వరలో నామిని ఖాతాలో జమ చేస్తామని తెలియచేశారు. ఈ సంధ్భంగా మృతుని భార్య సుబ్బమ్మ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వర ప్రసాద్ రెడ్డి, అడ్మిన్ నారాయణ, వెల్ఫేర్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, శానిటరీ సెక్రెటరీ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ప్రసాదం జగనన్న ఇళ్ళు...

## ఎమ్మెల్యే భూమన

తిరుపతి జూలై 6, (న్యూస్ పల్స్) ముఖ్యమంత్రి ప్రసాదం జగనన్న ఇళ్ళని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం ఎం.కొత్తపల్లి వద్ద మంగళవారం జగనన్న ఇళ్ళ స్థలాలకు జియో ట్యాగింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి ఎం.పి. గురుమూర్తి, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ గిరీష, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో వెంకటరమణ, ఎం.పి.డి.ఓ రాధమ్మ, సర్పంచ్ భారతీలు పూజలు నిర్వహించి జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇళ్ళులేని పేదవారికి స్థలమిచ్చి సొంతింటి నిర్మాణం చేయించి ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకెలుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మనమంతా కృతజ్ఞతలు తెలపాలన్నారు. తిరుపతిలోని వేలాదిమంది గూడులేని ప్రజలకి ఆహ్లాదకరమైన కొండల చెంత ఇళ్ళస్థలాలు ఇచ్చి సొంతింటి నిర్మాణం కట్టించి అద్దెదారుడ్ని సొంతింటి యాజమాని చేయిస్తున్న ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కులాలకు, మతాలకు, వర్గాలకు, రాజకీయాలకు అతీతంగ ఇళ్ళులేని ప్రతి పేదమహిళను సొంతింటికి యాజమాని చేయాడమే జగనన్న ధ్యేయమని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతి ఎం.పి డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ పేదల గుండె చప్పుడు స్పష్టంగా విన్నారు కాబట్టే పేద ప్రజల పక్షపాతిగా నిలుస్తూ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. ఏదో కొద్దిమందికే ఇచ్చామని కాకుండ ఊర్లకు ఊర్లనే పేదప్రజలాకు సొంతస్థలంలో సొంత ఇళ్ళు ఇవ్వాలనే దృడ సంకల్పంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఎం.పి. గురుమూర్తి పేర్కొన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీషా మాట్లాడుతూ ప్రకృతి వాతావరణంలో సొంతింటి నిర్మించి ఇవ్వడమే కాకుండా ఇక్కడ నివాసం వుండబోయేవారికి అవసరమైన అండర్ డ్రైనేజీ సిస్టమ్, అండర్ కరెంట్ కేబుల్ వర్కుతోబాటు, త్రాగునీరు, రోడ్లను ఏర్పరిచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం ఆలోచిస్తూ శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ గిరీషా ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ తిరుపతిలోని ఇళ్ళులేని అర్హులైన 8148 పేదలకు రెండు వందల ఎకరాల్లో ఇళ్ళస్థలాలు కేటాయించి ఇళ్ళు నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఇళ్ళ స్థలాల విషయంలో ఎలాంటి అవంతరాలు వచ్చిన తమని కలిస్తే సమస్యని వెంటనే పరిష్కరిస్తామన్నారు.

# ఈ మొక్కల వల్ల మీకు ఎలాంటి అదృష్టం కలుగుతుందో తెలుసా...



ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మొక్కల వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందుతున్నారు. అయితే అవి ఎక్కడెక్కడో పెరిగితేనే మనకు అన్ని లాభాలు వస్తున్నాయంటే.. మన ఇళ్లలోనూ మరియు ఆఫీసు వంటి చోట్ల పెరిగితే మనకు ఇంకా ప్రయోజనాలు దక్కుతాయో మీకు తెలుసా? అంతేకాదు మొక్కలు నాటడం, పెంచడం వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? వాస్తు శాస్త్రం ప్రకారం కొందరి జీవితాల్లో కొన్ని మొక్కలు పూర్తి అదృష్టాన్ని తీసుకొస్తాయట. ఆ మొక్కలు ఏంటో.. అవి ఎక్కడ లభిస్తాయో.. అవి ఎక్కడెక్కడ ఉండాలో పూర్తి వివరాలను ఈ స్టోరీలో చూడండి... తులసి మొక్క.. ఈ మొక్కను బాసిల్ అని కూడా పిలుస్తారు. ఇది భారతీయ కుటుంబాలలోని చాలా మంది ఇళ్లలో కనిపించే అత్యంత సాధారణమైన మొక్కల్లో ఇది ఒకటి. హిందూ మతంలో ఈ మొక్కకు గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఇది శుభంగా పరిగణించబడుతుంది. ఈ మొక్క ప్రతికూల శక్తులను దూరం చేస్తుంది. దీని వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని చాలా మంది నమ్ముతారు. తులసి ఆకులను తింటే దగ్గు, జలుబు వంటివి తగ్గుతాయి. అంతేకాదు ఈ ఆకులు గాయాలను నయం చేయడంలోనూ ఉపయోగపడతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం తులసి మొక్కలను మీ ఇంటి తూర్పు లేదా ఈశాన్య దిశలో ఉంచాలి. వెదురు మొక్క.. ఈ మొక్క ఆనందానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ఇది ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కాబట్టి ఇది చాలా అదృష్టంగా పరిగణించబడుతుంది. ఈ అదృష్ట మొక్కను సాధారణంగా కాండాలలో (ఒక వ్యక్తిగత మొక్క యొక్క సమూహం) ఉంచుతారు. అంటే రెండు కాండాలు జంటలకు వైవాహిక ఆనందాన్ని ఆశీర్వదిస్తాయి. మూడు కాండాలు పెరుగుదల మరియు ఆనందం కోసం అయితే ఐదు కాండాలు మంచి ఆరోగ్యం మరియు విజయాన్ని తెస్తాయి. మొత్తం కుటుంబం యొక్క మొత్తం అభివృద్ధి మరియు మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నందున ఒకరికి ఏడు కాండాలు కూడా ఉండవచ్చు. ఈ మొక్కను మీ ఇంటి ఆగ్నేయ దిశలో ఉంచాలి. మంచి ఆరోగ్యాన్ని పొందటానికి మీరు తూర్పు దిశలో ఉంచవచ్చు. అయితే, ఈ మొక్కను బెడ్ రూమ్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉంచకూడదు. మనీ ప్లాంట్.. ఈ ప్లాంట్ గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. ఇది పరిసరాలను సానుకూల శక్తితో నింపుతుంది. ఇది హానికరమైన రేడియేషన్‌ను కూడా గ్రహిస్తుంది. అందువల్ల, ప్రజలు దీనిని తమ టెలివిజన్ సెట్ దగ్గర లేదా రిఫ్రిజిరేటర్ దగ్గర ఉంచడానికి ఇష్టపడతారు. ఆందోళన మరియు ఒత్తిడితో బాధపడేవారు తమ ఇంటిలో లేదా వారి కార్యాలయంలో మనీ ప్లాంట్ ఉంచాలి. మీరు మొక్కను ఒకే దిశలో ఉంచవచ్చు. అయితే, మీరు మీ ఇంటి వెలుపల మొక్కను ఉంచకూడదు, 24/7 కలబంద మొక్క.. ఈ మొక్క చాలా వేగంగా కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహిస్తుంది. అలాగే ఆక్సిజన్ ను విడుదల చేస్తుంది. ప్రతికూలతను బే వద్ద ఉంచడానికి ఇది సహాయపడుతుంది. దానిని ఉత్తరాన లేదా తూర్పు దిశలో ఉంచాలి. దీని జెల్ తక్షణమే బర్న్ స్పాట్‌ను నయం చేస్తుంది. అలాగే, దీని జెల్ మీ జుట్టు మరియు చర్మానికి చాలా మేలు చేస్తుంది. స్పైడర్ ప్లాంట్.. ఈ మొక్కలు చూడటానికి చాలా అందంగా కనబడతాయి. అయితే వీటిని మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ నేల మీద ఉంచకూడదు. కానీ నేలమీద కుండీలలో ఉంచవచ్చు. ఈ మొక్కలు అలంకార ప్రయోజనాల కోసం ఉపయోగించబడవు, కానీ గాలిని శుద్ధి చేసే లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. లోటస్ ప్లాంట్.. ఈ మొక్కలను హిందూ మతంలో లక్ష్మీదేవిని, బౌద్ధ మతంలో లార్డ్ బుద్ధుడిని సూచిస్తాయి. ఈ మొక్క ఇల్లు మరియు కార్యాలయంలో ప్రశాంతత మరియు శాంతిని తెస్తుంది. శాంతి మరియు స్వచ్ఛతకు చిహ్నంగా, తామర మొక్కలు మీ జీవితంలో శ్రేయస్సు మరియు శాంతిని కలిగిస్తాయి. ఆధ్యాత్మికతలో ఉన్నవారు ఈ మొక్కను వారి ఇళ్లలో ఉంచవచ్చు. జాస్మిన్ ప్లాంట్.. ఈ మల్లె మొక్కలు కమ్మటి వాసన గల పువ్వులను ఉత్పత్తి చేస్తాయని మనకు తెలుసు. ఈ సున్నితమైన పువ్వులు మరియు వాటి ప్రత్యేకమైన సువాసన ఎవరినైనా ఆకర్షించగలదు. ఈ మొక్క దాని పువ్వుల వల్ల గొప్ప ఒత్తిడి తగ్గించేదిగా భావిస్తున్నారు. మీలో సానుకూల శక్తిని ప్రేరేపించడానికి మరియు మీ నరాలను ఉపశమనం చేయడానికి మీరు దీన్ని మీ కార్యాలయంలో ఉంచవచ్చు. ఇంటి లోపల ఉంచేటప్పుడు, మీరు దానిని ఉత్తర, తూర్పు లేదా ఈశాన్య దిశలో ఉంచాలి.

## ఒకే వరల్డ్‌కప్‌లో ఐదు సెంచరీలు.. రోహిత్ శర్మ వరల్డ్ రికార్డ్ సృష్టించిన రోజు

లండన్: సరిగ్గా రెండేళ్ల కిందట ఇదే రోజు 2019 వరల్డ్‌కప్‌లో ఇండియన్ టీమ్ వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఆ టోర్నీలో ఆకాశమే హద్దుగా చెలరేగిన రోహిత్.. 8 ఇన్నింగ్స్‌లో ఏకంగా ఐదుసార్లు మూడంకెల కన్నా ఎక్కువ స్కోర్లు సాధించడం విశేషం. గతంలో ఏ ఇతర క్రికెటర్‌కూ సాధ్యం కాని రికార్డు ఇది. అంతకుముందు 2015 వరల్డ్‌కప్‌లో శ్రీలంక క్రికెటర్ కుమార సంగక్కర 4 సెంచరీలతో క్రియేట్ చేసిన రికార్డును రోహిత్ తిరగరాశాడు. లీగ్ స్టేజ్‌లోనే సౌతాఫ్రికా, పాకిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌లపై సెంచరీలు చేసిన రోహిత్.. చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంకపై మరో సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. 2019 వరల్డ్‌కప్‌లో రోహిత్ సాధించిన ఈ అరుదైన ఫీట్‌ను గుర్తు చేస్తూ.. ఐసీసీ మంగళవారం ఓ వీడియోను తన ట్విటర్‌లో పోస్ట్ చేసింది.

# ఆ నలుగురిని సుక్కూ మరో లెవల్ కి ఎత్తేస్తాడా?



రంగస్థలం లాంటి క్లాసిక్ ని తెరకెక్కించిన సుకుమార్ ప్రస్తుతం పు ష్ప చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చరణ్ తరహాలోనే బన్నికి కొత్త ఇమేజ్ ని తెచ్చే చిత్రమవుతుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే అతడికి ఐకన్ స్టార్ గా ప్రమోషన్ కూడా ఇచ్చారు సుక్కూ. అందుకు తగ్గట్టే బన్నీని పాన్ ఇండియా స్టార్ గా ప్రమోట్ చేయనున్నారు. పుష్ప ద్యూయాలజీతో అతడికి సరికొత్త గుర్తింపు దక్కనుందని భావిస్తున్నారు. సుక్కూ తన హీరోల ఇమేజ్ ని మార్చేంతగా ప్రభావితం చేయగలడు. ఆ రకంగా బన్ని లక్కీ అనే చెప్పాలి. ఆర్య -ఆర్య 2 తర్వాత పుష్పతో బన్నికి సరికొత్త మేకోవర్ ని కూడా సుక్కూ చూపించనున్నాడు. తాజా సమాచారం మేరకు పు ష్ప షూటింగ్ ఈ వారంలో ప్రారంభమవుతుంది. హైదరాబాద్ షూట్ ముగిసిన తరువాత.. గోవాలో పలు అందమైన లొకేషన్లలో షెడ్యూల్ తెరకెక్కుతుంది. అటుపైనా విదేశాలకు వెళ్లాల్సి ఉంటుంది. చైనా లేదా థాయ్ లాండ్ లోని విదేశీ ప్రాంతాల్లో దట్టమైన అడవుల్లో కీలక భాగం చిత్రీకరణ పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయన్న ప్రచారం సాగుతోంది. మొదటి భాగం 80 శాతం చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. మిగతా భాగం సెప్టెంబర్ నాటికి పూర్తవుతుంది. రెండు భాగాలుగా తయారవుతున్న పుష్ప- 1 దసరా విడుదలను లక్ష్యంగా చేసుకోగా రెండవ భాగం వచ్చే ఏడాది చివర్లో విడుదల అవుతుంది. ఇక ఈ మూవీలో కథానాయికగా నటిస్తున్న రష్మిక మందన.. కీలక పాత్రలో నటిస్తున్న సునీల్ కి ఇది కీలకమలుపు అవుతుందన్న ఊహాగానాలు ఉన్నాయి. ఇక ఇదే చిత్రంతో విలన్ గా పరిచయమవుతున్న మలయాళీ హీరో ఫహద్ ఫాజిల్ పేరు టాలీవుడ్ లో మార్మోగుతుంది. ఇక ఇందులో సునీల్ గ్రేషేడ్ ఉన్న పాత్రలో కనిపించనున్నాడు. అతడు మునుపటి కంటే డిఫరెంట్ గా కనిపిస్తాడన్న టాక్ కూడా ఉంది. నిజానికి కంబ్యాక్ లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించాలన్న సునీల్ కల ఇప్పటివరకూ నెరవేరలేదు. త్రివిక్రమ్ అతడికి అవకాశాలిచ్చినా కావాల్సిన రేంజును ఇవ్వలేకపోయాడు. కానీ ఇప్పుడు సుకుమార్ పుష్పతో సునీల్ ని మరో లెవల్లో చూపించేందుకు ప్రయత్నించడం ఉత్కంఠ పెంచుతోంది. ఇక సునీల్ అడపాదడపా హీరోగా నటించేందుకు ప్లాన్ చేస్తున్నారన్న గుసగుసలు అలానే ఉన్నాయి.

# పవర్ ప్లేతో స్పీడ్ తగ్గించిన బుజ్జిగాడు

ఎన్నో యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ ల్లో నటించి మెప్పించి విభిన్నమైన నటుడిగా పేరు దక్కించుకున్న రాజ్ తరుణ్ కు హీరోగా ఉయ్యాల జంపాల సినిమాతో మంచి పేరు దక్కింది. మొదటి సినిమా తోనే మంచి నటుడిగా ప్రేక్షకుల అభిమానం దక్కించుకున్న రాజ్ తరుణ్ ఆ తర్వాత సినిమా చూపిస్తా మావ తో ఒక్కసారిగా మాస్ హీరోగా పేరు దక్కించుకుని జూనియర్ మాస్ మహారాజ్ అనే బిరుదును దక్కించుకున్నాడు. ఆ తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమా తో హ్యాట్రిక్ దక్కించుకున్న రాజ్ తరుణ్ కెరీర్ లో డౌన్ ఫాల్ సీతమ్మ అందాలు రామయ్య సిత్రాలు తో మొదలు అయ్యింది. ఆ తర్వాత ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేస్తూ ఉన్నా కూడా పెద్దగా సక్సెస్ లను ఈ హీరో దక్కించుకోలేక పోయాడు. అయిదు సంవత్సరాల తర్వాత ఒరేయ్ బుజ్జిగ సినిమాతో పాజిటివ్ రెస్పాన్స్ ను దక్కించుకున్నాడు. ఆ సినిమా తో మళ్లీ రాజ్ తరుణ్ బిజీ అవుతాడని అంతా భావించారు. ఓటీటీ ద్వారా విడుదల అయిన ఆ సినిమా కు విజయ్ కుమార్ కొండ దర్శకత్వం వహించాడు. ఒరేయ్ బుజ్జిగ సినిమా సక్సెస్ నేపథ్యంలో వెంటనే మరో సినిమాను వీరిద్దరు కలిసి చేశారు. రాజ్ తరుణ్ హీరోగా విజయ్ కుమార్ కొండ దర్శకత్వంలో రూపొందిన పవర్ ప్లే సినిమా నిరాశ పర్చింది. ఓటీటీ ద్వారా డైరెక్ట్ స్ట్రీమింగ్ అయిన ఆ సినిమా నిరాశ పర్చడంతో రాజ్ తరుణ్ మళ్లీ స్లో అయ్యాడా అనే అనుమానం కలుగుతుంది. కరోనా మొదటి వేవ్ ముగిసిన వెంటనే స్పీడ్ గా సినిమా ను చేసిన రాజ్ తరుణ్ సెకండ్ వేవ్ తర్వాత మాత్రం పెద్దగా సందడి చేయడం లేదు. ఇప్పటికే ఈయన స్టాండప్ రాహుల్ అనే సినిమాను ప్రకటించాడు. సంతో మోహన్ వీరంకి దర్శకత్వంలో మొదలైన ఈ సినిమా షూటింగ్ అప్ డేట్ ఏమీ ఇవ్వడం లేదు. రాజ్ తరుణ్ అసలు ఈ సినిమా షూటింగ్ లో జాయిన్ అయ్యాడా లేదా అనే విషయం లో క్లారిటీ ఇవ్వలేదు. ఒరేయ్ బుజ్జిగ సినిమా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో ఈయనతో సినిమాలకు పలువురు దర్శకులు ట్రై చేస్తున్నారట. కాని ఈయన మాత్రం ఇంతకు ముందు ఉన్నంత స్పీడ్ తో కొత్త సినిమాలను కమిట్ అవ్వడం లేదు అనే టాక్ వినిపిస్తుంది. కరోనా సెకండ్ వేవ్ తర్వాత యంగ్ హీరోల్లో దాదాపు చాలా మంది షూటింగ్ లను పునః ప్రారంభించారు. కాని రాజ్ తరుణ్ మాత్రం కొత్త సినిమా అప్ డేట్ ను ఇవ్వడం లేదు అంటూ మీడియా సర్కిల్స్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పవర్ ప్లే దెబ్బ వల్లే ఈ బుజ్జిగాడు కాస్త తగ్గి సినిమాలు చేస్తున్నాడా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# దగ్గుబాటి వారసుడి మూవీలో హీరోయిన్ గా కృతి సనన్ చెల్లెలు..?




స్టార్ ప్రొడ్యూసర్ దగ్గుబాటి సురేష్ బాబు తనయుడు రానా తమ్ముడు దగ్గుబాటి అభిరామ్ హీరోగా పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. ఇండస్ట్రీకి ఎంతో మంది యంగ్ టాలెంట్ ని ఇంట్రడ్యూస్ చేసిన క్రియేటివ్ డైరెక్టర్ తేజ చేతుల మీదుగా అభిరామ్ ని లాంచ్ చేస్తున్నారు. దీని గురించి ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు. అయినప్పటికీ పలు ఇంటర్వ్యూలలో అభిరామ్ ఈ విషయాన్ని వెల్లడించారు. తేజ డైరెక్షన్ లో ఓ లవ్ స్టోరీ చేస్తున్నానని.. అందులో తన రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ కూడా ఉంటాయని దగ్గుబాటి వారసుడు స్వయంగా తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లోనే ఈ సినిమా రూపొందనుంది. అయితే ఇందులో అభిరామ్ సరసన హీరోయిన్ గా ఎవరు నటిస్తారనేది క్వశ్చన్ మార్క్ గా ఉంది. cఉప్పెనc సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డమ్ తెచ్చుకున్న కృతి శెట్టిని హీరోయిన్ గా తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అంతేకాదు సెన్సేషనల్ బ్యూటీ డేట్స్ ఖాళీ లేకపోవడంతో సున్నితంగా తిరస్కరించిందని కూడా అన్నారు. ఈ క్రమంలో తాజాగా అభిరామ్ కు జోడిగా ఉత్తరాది భామ నుపూర్ సనన్ ను పరిశీలిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. c1 నేనొక్కడినేc సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన హాట్ బ్యూటీ కృతి సనన్ చెల్లెలే నుపూర్ సనన్. ఒక ప్రైవేట్ ఆల్బమ్ ద్వారా ఫేమస్ అయిన సోదరిని హీరోయిన్ గా ఇండస్ట్రీకి తీసుకురావాలని కృతి ఎప్పటి నుంచో ట్రై చేస్తోంది. నుపూర్ ఇటీవల అక్షయ్ కుమార్ తో కలసి cఫిల్హాల్ 2c మ్యూజిక్ వీడియోతో పలకరించింది. అయితే ఇప్పుడు అభిరామ్ సినిమాలో హీరోయిన్ గా నుపూర్ ని తీసుకోవాల్సిందిగా బీ టౌన్ నుంచి రానా కి రికమెండేషన్స్ వస్తున్నట్లుగా టాక్ నడుస్తోంది. మరి దగ్గుబాటి హీరో డెబ్యూ సినిమాలో ఏ బ్యూటీ కనువిందు చేయనుందో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

## బాలీవుడ్ నిర్మాతల దృష్టిలో పడిన ఖిలాడి బ్యూటీ..!

గల్ఫ్ సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా అడుగుపెట్టిన అందాల ముద్దుగుమ్మ డింపుల్ హయాతి.. ఆ తర్వాత cయురేకc అనే చిత్రంలో నటించింది. cఅభినేత్రి 2c సినిమాతో కోలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఈ క్రమంలో cగద్దలకొండ గణేష్c చిత్రంలో ఐటమ్ సాంగ్ చేసి మంచి క్రేజ్ సంపాదించుకుంది. అయితే వచ్చిన అవకాశాలన్నిటికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా.. స్టార్స్ సరసన నటించడానికే ఈ బ్యూటీ ప్రాధాన్యత ఇస్తూ వచ్చింది. ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజ కు జోడీగా cఖిలాడిc సినిమాలో నటిస్తోంది. జయంతీలాల్ గడ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని హిందీలో పెన్ స్టూడియోస్ బ్యానర్ పై విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు డింపుల్ హయతి బాలీవుడ్ నిర్మాతల దృష్టిలో పడిందని తెలుస్తోంది. స్టార్ డైరెక్టర్ శంకర్ - బాలీవుడ్ హీరో రణవీర్ సింగ్ కాంబోలో పెన్ స్టూడియోస్ వారు నిర్మిస్తున్న cఅపరిచితుడుc హిందీ రీమేక్ లో డింపుల్ కి ఓ కీలక పాత్ర ఇవ్వనున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. అయితే ఆ రోల్ ఏంటన్నది ప్రస్తుతానికి ఇంకా క్లారిటీ రావడం లేదు. ఇకపోతే బాలీవుడ్ యువ హీరో కార్తిక్ ఆర్యన్ అప్ కమింగ్ సినిమాలో కూడా డింపుల్ హయతి ని హీరోయిన్ గా తీసుకున్నారని సమాచారం. అలానే తమిళ్ లో విశాల్ హీరోగా నటిస్తున్న 31వ చిత్రంలో అమ్మడు ఫీమేల్ లీడ్ ప్లే చేస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. ఇక దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న cఆర్.ఆర్.ఆర్c చిత్రంలో ఈ బ్యూటీ గెస్ట్ రోల్ లో మెరవనుందని టాక్.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190